# కల



డోరపేటి

భోరున వర్షం కురుస్తున్నది.

ఉదయం నుండీ ప్రశాంతంగా ఉన్న వాతావరణం మధ్యాహ్నమయ్యేసరికి హఠాత్తుగా మారిపోయింది - ప్రకృతి ధర్మాన్ని తెలియజేస్తూ.

పెంటయ్య కూడా తెచ్చుకున్న తెల్లని డ్రెస్ వేసుకొని హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధమయ్యాడు.

"కలెట్టరులా గున్నడు నా తండ్రి!" తెల్ల డ్రెస్‌లో మెరిసిపోతున్న కొడుకును తనివితీరా చూస్తుకుంటున్న సెంద్రమ్మ హృదయానందం కళ్లను తన్నుకొని వచ్చింది.

"ఈడు తప్పకుండా డాట్టరే అయితడు" తండ్రి రామయ్య ఆశ హిమవన్నగాన్ని ఎక్కి కూచుంది - స్థిరంగా.

"నీ యవ్వ! ఇల్లు మంచిగ గప్పలే దేందే?"

అప్పుడే గుడిసె పైకప్పులో నుండి 'టప్' మంటూ పడిన మసి కూరిన నీటిచుక్క పెంటయ్య ఎడమ భుజంమీద మరక చేసి, తన కర్తవ్యం నెరవేర్చుకొని లోపలి బనియన్‌లో అదృశ్యం కావడం - ఆ వర్ధమాన జీవికి కోప కారణమైంది.

"ఏం జేతం బిడ్డా! నగశేపింత మంటె శేతుల పైన ల్లేకపాయె. సేను కలువు కొచ్చింది. నీకేమో ఇప్పుడే తొంద రొచ్చె..." రామయ్య ఆవేదన.

"నీ యవ్వ! నా సదువనేసరికి నీకు ఎక్కడలేని కష్టం గుర్తు కొస్తది. నా కీ సదు వొద్దు, ఏమొద్దు ఇగ ఊకో!" తండ్రి ఆవేదన తనయుని చిరాకును ఉక్రోషంగా మార్చగా, గబగబా డ్రెస్ మార్చుకోవడానికి ఉపక్రమించాడు - పెంటయ్య.

సెంద్రమ్మ మనసు విలవిల్లాడిపోయింది. లేక లేక పుట్టిన బిడ్డ [అందుకే ఆ పేరు పెట్టుకున్నారు]. "హరే! నీవు వాని మన్సుకు చైను లేకుండ జేస్త వేందే? కాలేజీ సదువులంటె ఎన్నుంటయ్? వానికి మన కష్టం దెలువదా? వాడు పట్నంల ఎంత కష్టపడ్తున్నడో నీవు జూడ వొయినవా?" అంటూ పెనిమిటిని తిట్టింది.

"నీ వూకో బిడ్డ. అయన సంగతి నీకు దెలువందా? అయ్యొప్పుడన్న నిన్ను తొత్వరంగ వోనిచ్చిండా? నీవు తయారుగా!" ఆప్యాయత నిండిన మనసుతో, ఆత్రతతో కొడుకును ముట్టుకోబోయి తన చేతుల మాలిన్యం వాని తెల్లబట్టలను అంటుకుంటుందేమోనని మిన్నకుండిపోయింది.

ఒక్క క్షణం తన తల్లిదండ్రి తనకోసం పడ్తున్న కష్టం గుర్తు కొచ్చింది పెంటయ్యకు.

కాని, ఒక సంవత్సరం నుండి ఇంటర్ చదువు పుణ్యమా అని తాను హైదరాబాద్‌లో పొందుతున్న సుఖం మరుక్షణం ఆ బాధను కనబడనంత దూరంగా విసిరేసింది.

చొక్కాపై బడ్డ మరకను కుండలో నీళ్లతో శుభ్రం చేసుకోసాగాడు పెంటయ్య.

"ఇంత వానల పోకపోతేంది బిడ్డా! పొద్దున పోదువు గాని." బిడ్డ ఎక్కడ ఇబ్బంది పడ్తాడో నన్న బాధ ప్రత్యక్షర ప్రత్యక్షమైంది - తండ్రి మాటల్లో.

"ఈ రోజు పోకపోతే రేపు టైముకు కాలేజీ కెట్ల బోవాలె? ఇప్పుడు దప్పితె మల్ల రేపు మధ్యాహ్నం దాక బసు లేదు. ఒక్క రోజు కాలేజీకి పోకపోతే ఎంత నష్టమొస్తదో నీకేం దెలుస్తదే?" కసురుకున్నాడు పెంటయ్య.

నిజానికి కాలేజీలో పాఠాలు ఇంకా సరిగ్గా ప్రారంభించనే లేదు. కాని, రేపు విడుదలయ్యే తమ అభిమాన హీరో సినిమా చూసేందుకు స్నేహితులతో కలిసి వేసుకున్న ప్లాన్ ఎక్కడ ఫెయిలవుతుందో నన్నదే అసలు బాధ.

"నీవు జెర్రసేపు ఊకుండవు గదనే! వాని పానం దింటవు" - భర్తను కసురుకుంటూనే గుడిసెలో నుండి బయటికి తొంగిచూసింది. "సినుకులు గూడ తక్కువయినయి. నీవు చెత్తిరి [గొడుగు] దీసుకొని పిలగాడ్ని బస్ కాడిదాంక పంపిచ్చిరా!"

"ఆఁ! గది గూడ నాకు నువు జెప్పాల్నా. గాయింత దెల్వదా నాకు." వెంటనే బదులిచ్చాడు రామయ్య.

"ఏమొద్దు తియ్యి! నేం బోత." తండ్రికి ఇబ్బంది కల్గకూడదన్న ధ్వనిని తన గొంతులో పలికించాడు పెంటయ్య.

కాని చిరిగిన గుడ్డల్తో, అతుకుల గొడుగు పట్టుకొని తనతో తండ్రి రావడాన్ని సహించే ధైర్యం లేదతని హృదయానికి.

అయినా తల్లిదండ్రుల ప్రేమ దాన్ని

అధిగమించింది, అనునయించింది కూడా.

** ** **

కొడుకుకు గొడు గిచ్చి, తను ప్లాస్టిక్ పేప రొకటి తలపై వేసుకొని బయలుదేరాడు రామయ్య.

రేగడి నేల కావడంవల్ల అక్కడక్కడ కాళ్లు జారుతున్నాయి.

"పైలం బిడ్డా! జెర గట్టి జాగ జూసి కాలు వెట్టు." కొడుకు కాలు జారితే తన కాలే జారినట్టు బాధ వడ్తూ తన్ను తా మరచి కొడుకునే గమనిస్తూ, మెత్తగా బెదిరిస్తూ నడుస్తున్నాడు రామయ్య.

"నరేలే!" బయటికి కనబడకపోయినా, కనురుకున్నాడు కొడుకు.

పెంటయ్య నేలమీద నడుస్తున్నాడన్న మాటే గాని, మనసంతా హైదరాబాద్‌లో గిరికీలు కొడ్తున్నది...

"అరే! పెంటేశ్! ఏమిట్రా ఇంతాలస్యం చేశావు? ను వ్వసలు రావేమో అనుకున్నాం!" ఆశ్చర్యం వ్యక్తం చేశాడు నుదర్శన్‌రెడ్డి.

పెంటయ్య తన పేరు బాగాలేదని, స్టైల్‌గా ఉండేందుకు హైదరాబాద్‌లో అలా మార్చుకున్నాడు అక్కడికి వచ్చిన క్రొత్తలోనే.

"వారం రోజులు అన్నమైనా మానేస్తాం! మూ డ్రోజులు నీళ్లైనా మానేస్తాం! ఒక రోజు పరీక్షయినా మిస్సవుతాం! కాని, మన అభిమాన హీరో సినిమా రిలీజ్ షో చూడకుండా ఎలా ఉంటాం, బాస్!" కళ్లెగరేస్తూ, తన హీరోను అనుకరించాడు పెంకటేశ్.

"అబ్బ! నీ యాక్షన్ డిటో మన హీరోలాగే ఉంటుందిరా! సినిమాల్లో చేరిపోరాదు గురూ!" పెంటేశ్ బలహీనతలు బ్రహ్మచారికి బాగా తెలుసు.

సొరకాయ లాంటి పెంటేశ్ ఆ క్షణంలో గుమ్మడికాయలా అయిపోయాడు. "చూస్తావుండు బాస్! మనం హీరోలమైపోయి, సినిమా రంగాన్ని ఓ ఆటాడించేస్తాం!" కరాటే పోజిచ్చాడు హీరోలా.

"అరె! అప్పుడే పదిగావొస్తుందిరా! జెల్ది బోవాలె. లేకుంటె టికెట్‌లు దొరకై" వేగిర వరచాడు మోయిజ్.

"పదండి పోదాం!" జేబులో నుండి యాభై రూపాయల నోటు చూపించాడు పెంటేశ్.

అందరి కళ్లూ ఆనందంతో మెరిశాయి.

"మరి కాలేజీ... " అదే నంవత్సరం జూనియర్ ఇంటర్‌లో చేరి, అప్పుడప్పుడే వీళ్ల స్నేహ వరిమళాల్ని ఆఘ్రాణిస్తున్న నుబ్బారావు అమాయకంగా అడిగాడు.

పగలబడి నవ్వేశా రందరూ.


మాటల్లోనే సినిమా థియేటర్ చేరుకున్నారు.

అప్పటికే అయిదు రూపాయల టికెట్ వద్ద క్యూలో మూడు వందల మంది దాకా ఉన్నారు. మరి కొద్దిసేవట్లో బుకింగ్ ప్రారంభ మవుతుంది.

ఆ నమయంలో టికెట్ ఎలా నంపాదించాలో ఈ మిత్ర వంచకానికి బాగా తెలును.

ముందుగా రెడ్డి ఇద్దరి మధ్య కాస్త ఖాళీగా ఉన్న స్థలంలో దూరాడు మెల్లగా.

వెనకనుండి "ఆయ్... ఓయ్... ఒరేయ్... అబెవే..." అన్న అరుపుల్ని లెక్కచేయకుండా.




"అరె ఏ క్యాహై భై. లైన్‌మెం ఆవోనా!" అన్నాడు వెనకున్న ఆర్భకుడు - శరీరానికి తీసిపోని మాటల్తో.

"హమ్ పైలే సే యహీ ఠైరే థే భై!" తల పైకెత్తి ఓ స్టైల్లిచ్చి, కాలర్ నరి చేసుకున్నాడు రెడ్డి.

మరో అయిదు నిముషాలు గడిచాయి.

బుకింగ్ బెల్ మ్రోగింది.

అంతా ఒక్కసారిగా దగ్గర దగ్గరగా జరుగుతూ ఉన్నారు.

అదే అదనుగా రెడ్డి ప్రక్కగా వెళ్లి వరుసలో చేరబోయాడు పెంటేశ్ - ముందే కొంత ఖాళీ రెడ్డి ఏర్పాటు చేసి ఉంచటం వల్ల.

వెంటనున్న వాళ్లంతా ఈసారి మరింత గట్టిగా అరిచారు.


"మారో..."

"లాగండి నా... కొడుకును."

"తన్నండి."

ఇంతలో అందులో నుండి ఎవడో అరిచాడు "పోలీస్! పోలీస్!" అంటూ.

ఒక రిద్దరు పెంటేశ్‌ను బయటికి లాగే ప్రయత్నం చేశారు.



ఎన్‌కౌంటర్

*"గురువారం నాడు జరిగిన 'ఎన్‌కౌంటర్'లో మరణించిన కుమార్ తీవ్రవాదని, ఇదివరకు రెండు ఆర్టీసీ బస్‌లు కాల్చిన నంఘటనలతోనూ, రెండు హత్యలతోనూ నంబంధనమున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. 'ఎన్‌కౌంటర్'లో చనిపోయిన కుమార్, తీవ్రవాదులతో నమావేశమైన ప్రాంతంలో ఎనిమిది బుల్లెట్లు, విప్లవ సాహిత్యం లభించాయి.*

*కుమార్ కుటుంబంలో అందరికంటె పెద్దవాడని, శారదా ఎలిమెంటరీ హైస్కూల్లో ప్రస్తుతం మూడవ తరగతి చదువుతున్నాడని పోలీసులు సేకరించిన నమాచారం వల్ల తెలుస్తున్నది."*

*కోగంటి మురళీకృష్ణ [ఒంగోలు]*

అప్పటిదాకా తమాషా చూస్తున్నట్లు నిలబడ్డ హోమ్ గార్డు చేతిలోని కర్రను నేలమీద బాదుతూ, ఉర్దూలో బూతులు తిడుతూ అక్కడికి వచ్చేశాడు.

అప్పటికే హీరో స్టైల్‌లో అందర్నీ దూరంగా నెట్టేస్తున్న పెంటేశ్, తన దగ్గరికి వచ్చేస్తున్న హోమ్ గార్డును చూసేనరికి, తన అభిమాన హీరో సినిమాల్లో పోలీసులను చితకబాదే దృశ్యం కళ్లముందు కదలాడింది.

వెంటనే "యూ౯ హ్హా!" అంటూ గాలిలోకి ఎగిరాడు.

అంతే...

తాను నడుస్తూ కుంట గట్టుదాకా వచ్చేశానని, ఆ కాలి బాటలో ఏమాత్రం ప్రక్కకు కదిలినా ప్రక్కనున్న కుంటలో వడిపోవడం తప్పదనే విషయం కాలు జారేదాకా తెలియలేదు పెంటయ్యకు.

"అర్‌రెరెరే...! వడ్తవు బిడ్డా!" కొడుకు నడకనే గమనిస్తున్న రామయ్య మాట పూర్తి ాకుండానే పెంటయ్య కాలు జారడమూ, రెండు కాళ్లూ అదుపు తప్పి జర్రున జారుతూ కుంట నీళ్లలో వడిపోవడమూ, చేతిలోని గొడుగు అల్లంత దూరాన పొదలో ఇరుక్కోవడమూ ఆలోచించేంత వ్యవధి కూడా ఇవ్వకుండా పూర్తయ్యాయి.

'అయ్యో బిడ్డా! ఎంత వనైపాయెరా! నేం జెప్తనే ఉంటి నూసి నడువుమంటాని" అంటూ నెమ్మదిగా గట్టు దిగి వచ్చి చేతు లందించాడు రామయ్య.

నడుం దాకా నీళ్లు. మోకాళ్ల దాకా బురద.

ప్యాంటు జేబులో తడిసిన నోట్లు. బురదలో కూరుకుపోయిన బూట్లు. తెల్లదనాన్ని ఏమాత్రం మిగుల్చుకోలేకపోయిన డ్రస్సు.

బిడ్డ బాధ చూడలేని రామయ్య కళ్లలో...

చెరిగిపోయిన కల దాచుకోలేని పెంటయ్య కళ్లలో...

సుళ్లు తిరిగాయి నీళ్లు.

ఇదంతా తనకు నంబంధం లేదంటూ, అక్కడికి మరో వంద గజాల దూరం నుండి హారన్ మోగిస్తూ వెళ్లిపోయింది బస్సు. ★